

# పుట్టిన రోజు బహుమతి

మల్లాది వెంకటకృష్ణమూర్తి

జ్‌కు బయల్దేరడానికి సిద్ధమవుతుండగా భగవతికి కాలింగ్ బెల్ తాలూకు చైమ్స్ వినిపించాయి. వెళ్ళితలుపు తీసింది.

బయట ఇరుగురు పెద్ద అద్దాల రువాని మోస్తూ నించుని కనబడ్డారు. మటలు కక్కుతున్నారు దాన్ని మోసుకు వటంవల్ల.

కాలింగ్ బెల్ మోగించినతను చెప్పాడు ెండు కాగితాలు అందించి.

"చమన్‌లాల్ షాప్ నుంచి ఈ స్టీల్ రువా తెస్తున్నాం ఈ ఎడ్రెస్‌లో డెలివరీ వ్వమని చెప్పారు. బీరువా లోపల ఎక్కడ పెట్టాలో చూపించి, ముట్టినట్లుగా ఎర్ర కాగితంమీద సొంతకం చేసివ్వండి."

అప్పుడు గుర్తుకు వచ్చింది భగవతికి తన భర్తని అద్దాల బీరువా కొనమని పోరు పెడుతున్న సంగతి తన పుట్టిన రోజు రోజు కనుకనే అది కొన్నారన్నమాట!

బీరువాని ఎక్కడ పెట్టాలో చూపించి సొంతకం చేసింది ఆ కాగితంమీద.

"తాళం చెవులు మీవారి దగ్గర వున్నాయి. కూలీలకి అరవై రూపాయలు ఇవ్వండి. ఒక్కొక్కరికీ పది..."

వేనిటీ బేగ్‌లోంచి అరవై తీసి ఇచ్చింది. తనకి నచ్చే కలర్ 'క్రీమ్ కలర్'. ఓవల్ షేప్‌లో వున్న నిలువుటద్దం. ఎంతో ముచ్చటగా వుంది.

భర్తని మనసులోనే మెచ్చుకుంది తృప్తిగా. రాత్రి ట్రంక్‌కాల్ చేసినప్పుడు మూడు నిముషాలు ఎక్స్‌టెన్షన్ తీసుకొని వెయ్యి ముద్దులు ఇవ్వాలి...

క్లబ్‌కెళ్ళి చీకటి పడుతుండగా తిరిగి వచ్చింది ఇంటికి. లైట్ వెలిగించాక ఇంటిని చూస్తే గుండె గుభేలుమంది భగవతికి.

పూచిక పుల్ల కూడా లేదు ఇంట్లో. పూర్తిగా ఖాళీగావుంది.

గంట తర్వాత వచ్చిన సబిన్‌స్పెక్టర్ భగవతి చెప్పింది విని చిన్నగా నవ్వి చెప్పాడు.

"ఇది మూడోసారి ఆ దొంగలు ఇల్లు మొత్తం దోచుకోవటం. ఆ బీరువాలో అరలుండవు. బీరువా తలుపులకి తాళం లోపలనుంచి తీసుకొనే ఏర్పాటు వుంటుంది అందులో ఇద్దరు దొంగలుంటారు. బీరువా ద్వారా ఇదరు దొంగలని మీరే ఇంట్లోకి మీకు తెలియకుండా రప్పించారన్నమాట. మీరుబయటకెళ్ళగానే లోపలనుంచి తాళం తెరచుకుని బయటికి వచ్చి, మిగతా దొంగల సహాయంతో వాళ్ళు మీ ఇల్లంతా గుల్ల చేసి వెళ్ళారు వాళ్ళని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం..."

భగవతి కుప్పలా కూలిపోయింది ఏడుస్తూ.

## భూకంపాల ఉనికిని తెలిపే భూగర్భ కేంద్రం

ఆర్మీనియాలో భూగర్భ భౌగోళిక వాతావరణ అధ్యయన కేంద్రం కోసం 378 మీటర్ల పొడవు సొరంగాన్ని తొలవడం పూర్తయింది. ట్రాన్స్ కకేసస్‌లో యిదే మొట్టమొదటి కేంద్రం. ఈ నిర్మాణం పని పూర్తి అయిన వెనువెంటనే ఆర్మీనియన్ భూగర్భ శాస్త్రవేత్తలు, నిత్య జీవితాన్ని భయాందోళనలకు గురిచేసే ప్రాంతాల్లో భూకంపాల ఉనికిని కనిపెట్టగలరు త్రికోణాకారంలో నిర్మించబడిన యీ సొరంగంలో 9 విభాగాలుంటాయి. ప్రతి ఒక్క విభాగంలో, భూగర్భ పొరల ఉనికిని రికార్డు చేసేందుకు వేరు వేరు పరికరాలను అమర్చుతారు.

భూకంపాల చిహ్నాలను గమనించే యీ వాతావరణ అధ్యయన కేంద్రం, భూమి యొక్క పై పొరల్లోని అలజడుల్ని,భూ అయస్కాంత క్షేత్రం లోని మార్పులను, రాబోయే విధ్వంసానికి సంబంధించిన యితర చిహ్నాలను నమోదు చేస్తుంది. భూగర్భ వాతావరణ అధ్యయన కేంద్రం యీ సమాచారాన్ని భూమి పైన వుండే కేంద్రానికి ప్రసారం చేస్తుంది. వీటికి సంబంధించిన పనినంతా కంప్యూటర్ల ద్వారా నిర్వహించబడుతుంది.